GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 360 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 09-07-2025 | పేజీలు : 2

## శ్రీశైలం డ్యామ్ గేట్లు ఎత్తివేత..

- సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు..!

**టి మీడియా, జూలై 8, శ్రీశైలం :**



శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లను ఎత్తివేశారు. దాంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ నాగార్జునసాగర్ వైపుకు పరుగులు తీస్తున్నది. ఏపీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆనకట్టపై కృష్ణమ్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణమ్మకు పసుపు, కుంకుమ, చీరసారెలను సమర్పించారు. ఆ తర్వాత ఆనకట్టపై 6, 7, 8, 11 గేట్ల ద్వారా లాంచనప్రాయంగా నీటిని విడుదల చేశారు. అంతకు ముందు సీఎం శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలను దర్శించుకున్నారు. సీఎం వెంట పలువురు మంత్రులు, అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఉన్నారు.కృష్ణానదీ పరివాహక ప్రాంతంతో పాటు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయానికి వరద పోటెత్తుతున్నది. సుంకేశుల, జూరాల నుంచి 1.70లక్షల క్యూసెక్కులకరుపైగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882 అడుగుల మేర నీరు ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం కుడి, ఎడమ జల విద్యుదుత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ, బిజీ

- కేంద్ర మంత్రులతో భేటీ
- యూరియా కోసం జెపి నడ్డకు
- స్మార్ట్ సిటీ సహకారం కోసం ఫీయూష్ గొయల్ తో చర్చలు





**టీ మీడియా, జూలై 8,ఢిల్లీ :**

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మంగళ వారం రెండవ రోజు ఢిల్లీ లో బిజీ,బిజీ గా గడిపారు.పలువురు కేంద్ర మంత్రులు ను కలిశారు.ముఖ్యంగా యూరియా, స్మార్ట్ సిటిగురించి చర్చలు చేసారు.సహకరించాలని కోరారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో పీయూష్ గోయల్ గారితో ముఖ్యమంత్రి సమావేశమై తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి పలు కీలక ప్రాజెక్టుల విషయంపై చర్చించారు.ద ఆమోదించిన ? 596.61 కోట్లను సత్వరం విడుదల చేయాలని కోరారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫీజుబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి కి ముఖ్యమంత్రి వివరించారు.తెలంగాణ ప్రభుత్వం ఆదిభట్లలో అత్యున్నతమైన మౌలిక వసతులతో ప్రత్యేకమైన రక్షణ, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసిందని వివరిస్తూ, హైదరాబాద్ – బెంగళూర్ పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని, కేంద్ర ప్రభుత్వం వాటికి మద్దతుగా నిలవాలని గోయల్ ని కోరారు.

**యూరియాను సకాలంలో**

తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిజేపీ నడ్డా కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్ – జూన్ మధ్య రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం, వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న సమయంలో యూరియా సరఫరా కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రికి వివరించారు.జులై నెలకు సంబంధించి దేశీయంగా ఉత్పత్తయిన యూరియా 63 వేల మెట్రిక్ టన్నులు, విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా 97 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని వివరిస్తూ వెంటనే విడుదల చేయాలని కోరారుఅలాగే, తెలంగాణకు దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను పెంచాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని, వాటి సంఖ్య కూడా పెంచాలని కోరారు. కేంద్ర మంత్రి గారితో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి , ఎంపీలు డాక్టర్ మల్లు రవి , చామల కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# రాయలసీమ రతనాల సీమ కావాలని ప్రార్థించా

- కృష్ణమ్మకు జలహారతిలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి సాగర్‌కు నీటి విడుదల

**టీ మీడియా, జూలై 8, శ్రీశైలం :**





శ్రీశైలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత జలాశయం వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. ప్రవాహం వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. ఆ తర్వాత రైతులతో కలిసి చంద్రబాబు జలాశయం గేట్లను ఎత్తి సాగర్?కు నీటిని విడుదల చేశారు. 6, 7, 8, 11 నంబర్ గేట్లు ఎత్తారు. దీంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.తన జీవితంలో చాలా సంతోషకరమైన రోజు అని చంద్రబాబు పేర్కొన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం నిండటం శుభపరిణామమని తెలిపారు. పైనుంచి వచ్చిన జలాలతో ప్రాజెక్టు నిండుగా ఉందన్నారు. ప్రస్తుతం జలాశయంలో 200 టీఎంసీలు ఉన్నట్లు వివరించారు. శ్రీశైలం మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించానని రాయలసీమ రతనాల సీమ కావాలని ఆయణ్ని ప్రార్థించినట్లు చెప్పారు. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుందని వెల్లడించారు. జలాలే మన సంపద వాటితోనే రైతుల కష్టాలు తీరతాయని సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలని ముఖ్యమంత్రి అభివర్ణించారు.పోతిరెడ్డిపాడు, గాలేరు–నగరి, గండికోట అన్నీ మేమే తెచ్చాం. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్‌వన్ కావాలనేది నా లక్ష్యం. మేం చేసిన అభివృద్ధిని హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. ఈ నెల 15 కల్లా జీడిపల్లికి నీళ్లు రావాలని టార్గెట్ విధించాను. ఈ నెల 30 కల్లా కుప్పం, మదనపల్లెకు నీళ్లు తీసుకెళ్తాం. సముద్రంలో కలిసే నీటిని తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మంచిది. ఆ నీటిని వాడుకుంటేనే రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌లుగా మారుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. మన పంటభూములకు సిరిసంపదలు ఇచ్చేది ఈ జలాశయాలేనని చెప్పారు. వంశధార, పోలవరం, బనకచర్ల అనుసంధానం కావాలన్నారు. నదులు అనుసంధానమైతే కరవు అనే మాటే వినబడదని తెలిపారు. నీటిని సమర్థంగా వాడుకుంటే కరవు అనేదే ఉండదని రైతుల ఆదాయం పెరగాలంటే మెట్ట, ఉద్యాన పంటలు వేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అంతకుముందు చంద్రబాబు శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. మల్లన్న సన్నిధికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత రత్నగర్భ గణపతిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో గోశాలను సందర్శించారు. దర్శన అనంతరం స్వామివారి మండపంలో వేదపండితులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్ సహా కోర్టుల్లో బాంబు మెయిల్స్

- ఫేక్ అని తేల్చిన పోలీసులు

**టీ మీడియా,జూలై 8,హైదరాబాద్ బ్యూరో :**




ప్రస్తుతం ఫేక్ మెయిల్స్, ఫేక్ కాల్స్‌తో గుర్తు తెలియని వ్యక్తులు ప్రజలను, అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో పాఠశాలలు, విమానాశ్రయాలు, విమానంలో బాంబులు పెట్టినట్లు బెదిరింపులు వచ్చాయి. అధికారులు అప్రమత్తమై తనిఖీల చేయగా బాంబు లేనట్లు తెలుస్తోం ది. అధికారులు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న ఆకతాయిలు మాత్రం బెదిరింపు కాల్స్, మెయిల్స్ చేయడం ఆపడం లేదు. తాజాగా హైదరాబాద్?లోని పలు కోర్టుల్లో బాంబులు పెట్టినట్లు మెయిల్ వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే,బాంబు లేనట్లు తేల్చిన పోలీసులు : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో బాంబులు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్ రావడంతో పోలీసు అధికారులు అప్రమత్తం అయ్యారు. నగరంలోని రాజ్‌భవన్, పాతబస్తీలోని సిటీ సివిల్ కోర్టు, జింఖానా క్లబ్, సికింద్రాబాద్ సివిల్ కోర్టుల్లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. వెంటనే అప్రమత్తమైన సిటీ సివిల్? కోర్టు సిబ్బందిని అధికారులు బయటకు పంపించారు. పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. పాతబస్తీలోని సిటీ సివిల్ కోర్టులో కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేసి తనిఖీలు చేపట్టారు. చివరికి బాంబు లేదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల డిమాండ్ :** అబ్దియా అబ్దుల్లా పేరుతో తెల్లవారుజామున 3.43కి మెయిల్స్ వచ్చినట్లు, అన్నా వర్సిటీ పూర్వ విద్యార్థుల పేరుతో మెయిల్ పంపినట్టు పోలీసులు వెల్లడించారు. ఈ బాంబు బెదిరింపులపై న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని పలు సివిల్ కోర్టులకు ఇదే తరహా ఈమెయిల్ రావడంతో న్యాయవాదులు న్యాయమూర్తులు భయాందోళనకు గురయ్యారు. ఎవరైతే ఈమెయిల్ పంపారో వారిని గుర్తించి పోలీసులు మెయిల్స్ పంపిన వారిపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు.

**బేగంపేట విమానాశ్రయంలో** హైదర్జాబాద్? బేగంపేట విమానాశ్రయానికి గత నెల 18న బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో బేగంపేట పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే బాంబు డాగ్ స్క్వాడ్?తో విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. గుర్తుతెలియని ఆగంతకుడు ఫోన్‌కాల్, ఈ మెయిల్ చేసి బాంబు పెట్టినట్లు బెదిరించడంతో పోలీసులు హుటాహుటిన విమానాశ్రయానికి చేరుకున్నారువిమానాశ్రయ ప్రాంగణంతో పాటు లోపల రన్?వేపై తనిఖీలు చేపట్టారు. బాంబు పెట్టారన్న సమాచారం రావడంతో సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ఉండే డిజాస్టర్ రెస్పాన్స్? సిబ్బంది కూడా విమానాశ్రయానికి చేరుకున్నారు. తనిఖీల అనంతరం బాంబు లేదని తెలిపారు.

# గుంటూరు మిర్చికి జాతీయస్థాయి గుర్తింపు

- ఈ నెల 14న అవార్డు ప్రదానం

**టీ మీడియా, జూలై 8,గుంటూరు :**



మిర్చికి మరో నేషనల్ అవార్డు దక్కింది. ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ఓడీఓపీ) విభాగంలో ఈ గుర్తింపు లభించింది. 2023–2024 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మిరప సాగు, రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు, ప్రభుత్వ సహకారంపై జిల్లా పాలనాధికారి నాగలక్ష్మి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. స్పందించిన కేంద్ర బృందం ఒక జిల్లా ఒక ఉత్పత్తి విభాగం కేటగిరీలో ఈ సంవత్సరం జనవరిలో గుంటూరు జిల్లాలో పర్యటించింది. ఈ మేరకు ఓడీఓపీ విభాగంలో గుంటూరు మిర్చిని అవార్డుకు ఎంపిక చేసినట్టు కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 14వ తేదీన దిల్లీలో జరగనున్న కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్‌గోయల్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోనున్నారు.గుంటూరు జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట మిరప. ఈ మిర్చికి ఘాటు ఎక్కువ. ఇక్కడి భూములు, సాగు విధానాలు, వాతావరణం వల్ల ఇతర ప్రాంతాల్లో పండే మిర్చితో పోలిస్తే దీనికి ప్రత్యేకత ఉంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా గుంటూరు మిర్చి మన్నన పొందుతోంది. గుంటూరులో విత్తనం మొదలుకుని ఎగుమతుల వరకు అన్ని దశల్లోనూ ఈ మిర్చికి ప్రత్యేకతలు ఉన్నాయి. పొరుగు రాష్ట్రాల రైతులు సైతం ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కొత్తగా మార్కెట్లోకి వచ్చే ఎరువులు, పురుగుమందులను ఇక్కడే పరిచయం చేస్తున్నారు. సాగులో కొత్త పద్ధతులకూ గుంటూరు జిల్లా నెలవుగా ఉంది. ఆసియాలో అతిపెద్దదైన మిర్చియార్డు కొలువైంది కూడా ఇక్కడే. రైతులకు గిట్టుబాటు ధర దక్కేవరకు మిర్చిని నిల్వ చేసుకోవడానికి గుంటూరు పరిసరాల్లో 80కిపైగా శీతల గిడ్డంగులు ఉన్నాయి. విత్తన పరిశోధన స్థానం లాం, మిర్చిలో పురుగుమందుల అవశేషాల శాతాన్ని పరీక్షించే లేబొరేటరీ అందుబాటులో ఉన్నాయి.ఈ ప్రత్యేకతలతో గుంటూరు జిల్లా యంత్రాంగం 76 పేజీల రిపోర్టును ఒక జిల్లా ఒక ఉత్పత్తి విభాగం కింద కేంద్ర ప్రభుత్వానికి పంపింది. రైతులు బృందంగా ఏర్పడి రసాయన రహిత మిర్చి ఉత్పత్తిలో భాగస్వాములు కావడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను అందులో తెలిపారు. గత జనవరిలో పర్యటించిన కేంద్ర ప్రభుత్వ బృందం క్షేత్రస్థాయిలో అన్ని అంశాలను పరిశీలించి అవార్డుకు ఎంపిక చేసింది.

## సూపర్వైజర్ల వేధింపులు

- మహిళా కార్మికులతో నిరసన

**టీ మీడియా, జూలై 8,రామగుండం:**



నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న మహిళా కార్మికులను సూటిపోటీ మాటలతో వేధిస్తున్న సూపర్వైజర్లను వెంటనే సస్పెండ్ చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. మహిళా కార్మికులతో కలిసి కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. 'ఆ వేధింపులు భరించలేకపోతున్నాం మాకు భద్రత కల్పించండి..' అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని పాత 50 డివిజన్లలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసే రిక్షా,

# ఇంటి నెంబర్‌తో రిజిస్ట్రేషన్లు చెల్లవు

- ఆక్రమణలపై ఫిర్యాదులు రావడంతో నిర్ణయం

**టి మీడియా, జులై8,కరీంనగర్ :**



జిల్లాలో వింత పరిస్థితి ఏర్పడింది. గతంలో గృహ పన్ను రశీదు, ఆన్?లైన్? అసెస్?మెంట్? ఉంటే ఆ ఇంటి నెంబరుతో రిజిస్ట్రేషన్? చేసేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. అలాంటి రిజిస్ట్రేషన్? చేయడానికి వీల్లేదని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కలెక్టర్?కు భూ ఆక్రమణలపై ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన తర్వాత సీపీ నిర్ణయం తీసుకున్నారు.200 భూములను నిషేధిత జాబితాలోకి : రేకుర్తిలో మూడు సర్వే నెంబర్లలోని 476 రిజిస్ట్రేషన్లను కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, అధికారులు రద్దు చేశారు. ఈ ఘటన సంచలనం సృష్టించింది. కొత్తపల్లి శివారులోని సుమారు 200 సర్వే నెంబర్లలోని స్థలాలను నిషేధిత జాబితాలో అధికారులు చేర్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి ఇళ్లు, స్థలం వారిదేనని, ఎలాంటి వివాదాలు లేవని అమ్మేవారు ధ్రువీకరణ పత్రం తీసుకొస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని సబ్ రిజిస్ట్రార్లు స్పష్టం చేస్తున్నారు. కార్యదర్శులు మాత్రం తమకు అధికారిక సమాచారం లేదని, రాసి ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఇరు శాఖల తీరుతో క్రయవిక్రయదారులు, వారసులు ఇబ్బందులు పడుతున్నారు.కరీంనగర్?లోని చాలా గ్రామాల్లో 80 శాతం ఆస్తులకు ఎలాంటి పట్టాలు లేవు. ఇంటి నంబరు, గ్రామ పంచాయతీ పన్నులతోనే నెట్టుకొస్తున్నారు. పాత నివాసాలు కావడంతో వారి వద్ద ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా లేవు. ఆ ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మాత్రం చిక్కులు తప్పడం లేదు.ప్రస్తుతం పదిలోపే రిజిస్ట్రేషన్లు : గంగాధర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ నూర్ అఫ్జల్‌ఖాన్ నెల రోజులపాటు సెలవులకు వెళ్లారు. జూనియర్ సహాయకుడు అజ్మత్ సబ్‌రిజిస్ట్రార్‌గా అదనపు విధులు నిర్వహిస్తున్నారు. ఆరుగురు చేసే పనులు ఇద్దరే చేస్తుండటంతో పని ఒత్తిడి పెరిగిందని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలో రోజుకు 48 రిజిస్ట్రేషన్లు జరిగేవి. అయితే ప్రస్తుతం కేవలం పదిలోపే జరుగుతున్నాయి.జిల్లాలో పది రోజులుగా ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన రూ.2 కోట్లు రాకుండా పోయాయి. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఇరు శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాల్సిన అవసరముంది. కలెక్టర్? స్పందించి పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.అన్నిరకాల అనుమతులు ఉంటేనే రిజిస్ట్రేషన్ : న్యాయస్థానం, జిల్లా కలెక్టర్, ఇతర ఫిర్యాదుల ద్వారా వచ్చిన భూములను రిజిస్ట్రేషన్ చేయకుండా వెంటనే సబ్‌రిజిస్ట్రార్లు నిషేధిత జాబితాలో చేరుస్తారని ఉమ్మడి కరీంనగర్? జిల్లా ప్రవీణ్? కుమార్? తెలిపారు. ఆ జాబితాలోనివి రిజిస్ట్రేషన్లు చేయడానికి వీలుపడదన్నారు. ఆ భూమికి సంబంధించి యజమానులు వచ్చినా పూర్తి వివరాలు ఇస్తారని, సబ్ రిజిస్ట్రార్లు అన్ని రకాల అనుమతి ఉన్న భూములను మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తున్నారని వివరించారు.ఎలాంటి ఇబ్బందులు లేని ఇళ్లు, నిషేధిత సర్వేలో లేని ప్రాంతాల్లో ఇల్లు విక్రయించే వారికి గ్రామ పంచాయతీ కార్యదర్శులు లేఖలు ఇచ్చేలా ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలి

- న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**టీ మీడియా, జూలై 8 పెద్దపల్లి బ్యూరో:** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ పోలీస్ అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ 24ని7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాలసిన బాధ్యత అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సీపీ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్ ఉన్నారు.

# విజయవంతంగా సర్జరీలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**టీ మీడియా,జూలై 8,పెద్దపల్లి :** జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించిన వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉండడము వల్ల కరీంనగర్ లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిటై ఇ.ఆర్.సి.పి, స్టేటింగ్ చేయించుకుంది. ఈమె తీవ్రమైన గ్లాడ్ బ్లాడర్ ఇన్ఫెక్షన్ పాక్రియస్ ఇన్ఫెక్షన్ లతో బాధ పడుతూ,మూడు రోజుల క్రితం డా.కె.శ్రీధర్ ని సంప్రదించగా వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు,స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకున్నారు. నేడు సదరు మహిళకు జిల్లా ఆసుపత్రిలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో లాప్ సర్జన్ డా.శ్రీకాంత్,జనరల్ సర్జరీ డా.సాయి ప్రసాద్,మత్తు వైద్యులు డా. కృష్ణవేణి,డా.స్వాతి విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ నిర్వహించారు. అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 35 సంవత్సరాల ఒక మహిళ ఉదయం ఓపి లో తీవ్రమైన కడుపు నొప్పితో రాగా వెంటనే స్కానింగ్ చేస్తే గర్భ సంచి పక్కకు వున్నా అండాశయము మెలిక పడి గ్యాగ్రినుగా మారడం జరిగింది. ఇదే మహిళకు కడుపులో ఒక్క లీటర్ వరకు రక్త స్రావము జరిగినది. వెంటనే స్పందిచిన వైద్యులు డా.స్రవంతి,గైనకలజిస్ట్,డా. సౌరయ్య,మత్తు వైద్యులు,డా.కె.శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ సర్జరీ నిర్వహించి చెడిపోయిన భాగాన్ని తొలగించడము జరిగింది. ఎమర్జెన్సీ లో స్పందించి ఈ సర్జరీ చేయడం వల్ల ఆ మహిళకు ప్రాణాపాయ ముప్పు తప్పింది. జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలు ఉపయోగించు కోగలరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



# వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**టీ మీడియా, జూలై8,మేడ్చల్:** దుండిగల్ మున్సిపల్ లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా చర్చి గాగిలాపూర్ లో విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్టింగ్ చేసి ఘన నివాళులర్పిం చారు .ఈ కార్యక్రమంలోసుధాకర్ రెడ్డి, సెల్వ రెడ్డి, రాజారెడ్డి, బాబు, రాజు, రఫీ, సామిల్ రెడ్డి, సుధాకర్, షాహిద్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## వై.ఎస్.ఆర్ కు నివాళులు అర్పించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం గాంధీ భవన్ లో వై ఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. ఈ సందర్భముగా చిన్నారెడ్డి మాట్లాడుతూ మహానేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఆయన సీఎంగా ఉన్న రోజులు ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీల మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రిమెంబర్స్ మెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం, ఇందిర జల ప్రభ ద్వారా పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. ఆయన వ్యూహాత్మకంగా, ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్దంగా చేసిన ప్రతి ఒక్క పథకం విజయవంతం అయి పేదల పాలిట పెన్నిధి వై.ఎస్.ఆర్. గారు అయ్యారని అన్నారు. ఇవ్వాళ మహానేత వై.ఎస్.ఆర్. 76వ జయంతి సందర్భముగా వారికి మా ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి

**టి మీడియా, జులై 8 ,ఆత్మకూరు:**



మక్తల్ నియోజకవర్గం, ఆత్మకూర్ పట్టణంలోని 7 వార్డుకు చెందిన బిజెపి కార్యకర్త వడ్డే ఆంజనేయులు కొద్ది రోజుల క్రితం మేస్త్రి పని చేస్తూ ప్రమాదవశాత్తు బిల్డింగ్ నుంచి కింద పడడంతో తన రెండు కాళ్ళకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి వడ్డే ఆంజనేయులును పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చి, ఆర్థిక సాయం అందించాడు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎద్దుల ఎల్లన్న, ఉపాధ్యక్షుడు పోలేల రాజు, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు తమ్మలి విజయ్ , మండ్ల సురేష్ , కే ఆనంద్ , వడ్డే నరసింహ , సోషల్ మీడియా కన్వీనర్ కే శివ కుమార్ , భూత్ అధ్యక్షులు వల్లూరి రవి , చిన్న బండ భాస్కర్ , నాయకులు హరి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చకు రా ఎమ్మెల్యే మేఘారెడ్డి సవాల్

**టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :**




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 18 నెలల కాలంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 60వేల ఉద్యోగాలిచ్చాం. లక్ష ప్రైవేటు ఉద్యోగాలిచ్చాం. ప్రెస్లో మాట్లాడే కేటీఆర్ ఎల్బీ స్టేడియానికి వస్తే 60వేల ఉద్యోగులను లెక్కపెట్టి చూపిస్తామంటే అక్కడకు రాడు, అసెంబ్లీకి రమ్మంటే అక్కడకూ రాడంట. కొడంగల్ వస్త, గజ్వేల్కొస్త, సిరిసిల్లకొస్త అంటూ బీరాలు పోతున్నారంటూ వనపర్తి శాసనసభ్యులు గౌరవ తూడిమేగా రెడ్డి విమర్శించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాది ముబారక్, సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. 517 సిఎంఆర్ఎఫ్ చెక్కులను 204 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేటీఆర్ ఏమి పుడంగి కాదుఆయన సిరిసిల్ల ఎమ్మెల్యే, నేను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని. వనపర్తి నుంచి సవాల్ చేస్తున్నాం. మాతో చర్చకు రా. 60వేల పుస్తకాలు చదివిన మీ అబ్బను తీసుకుని అసెంబ్లీకి రా. అక్కడ చర్చిద్దాం. మీకు సీఎం రేవంత్ రెడ్డికి పోలికా? ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. హామీలకు కట్టుబటి ఉంది. అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే ఒక్కొక్కటిగా హామీలను నెరవేస్తూ వస్తున్నాంని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జులై 8,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని డివిజన్.1 , క్రాంతినగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి,ఎన్, ఎమ్,సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, జివి రెడ్డి, నవీన్, ప్రభాకర్, బుగ్గ రెడ్డి,రాజసుర, శ్రీధర్, సురేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందిం చుకోవాలి

- స్నేహ నెక్ ఫౌండేషన్ ప్రశాంత్ రెడ్డి

**టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :**



స్నేహ నెక్ ఫౌండేషన్ ప్రశాంత్ రెడ్డి టీం లీడర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దిగట్ల మోజర్ల పెద్దమందడి మండలం నందు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు, విద్యార్థులకు మంగళవారం ఉచితంగా బ్యాగులు, నోటు పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేహా ఫౌండేషన్ టీం లీడర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు మంచి అలవాట్లను కూడా అలవర్చుకోవాలని అదేవిధంగా ఈరోజు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించినటువంటి డ్రగ్స్, మద్యపానియాలకు బానిసలు కాకుండా, వాటికి దూరంగా ఉండి,చక్కగా చదివి ఐ.ఏ.ఎస్ ఐ.పీ.ఎస్ ఉద్యోగాలు సాధించాలని కోరారు. టీమ్ మెంబర్స్ శశిధర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, మాన్తీష్ రెడ్డి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. వరప్రసాదరావు మాట్లాడారు, ఉపాధ్యాయులు పి వెంకటస్వామి, గద్వాల కృష్ణ, పుల్లయ్య, మధుసూదన్, ఎన్ వెంకటస్వామి, ఏ వెంకటస్వామి, చిన్నారెడ్డి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బైక్ ర్యాలీ

**టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :** జులై 9ను దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెకు సంఘీభావంగా వనపర్తి పట్టణంలో సోమవారము సాయంత్రము టీఎస్ యుటిఎఫ్, డిటిఎఫ్, టిపిటిఎఫ్ ,పెన్షన్ దారుల ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి బయలుదేరి కర్నూల్ రోడ్, రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ తదితర ప్రాంతాలలో ర్యాలీగా నిర్వహించడం జరుగింది. ఈసందర్భంగా రాజీవ్ చౌక్ దగ్గర జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహార శైలి వాళ్లు దుయ్యబట్టారు. కార్మిక చట్టాలను, రైతు చట్టాలను వెంటనే ఉపసహరించు కోవాలని,పెరుగుతున్న ధరలను తగ్గించాలని, పెన్షన్ ధారుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్, డిటిఎఫ్, టిపిటిఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్,కె . ఏసోబ్ , డి కృష్ణయ్య, బి, శ్రీనివాసులు, కొంతకాలం వెంకట్ నారాయణ,శివారెడ్డి శ్రీనివాస్ గౌడ్ బి. వెంకటేష్,హామీద్, ఆర్ రామన్ గౌడు అగ్గి రాముడు, ఆర్ రామన్ గౌడు, వేణుగోపాల్, మద్దిలేటి , రైతు సంఘం నాయకులు జక్కుల వెంకటయ్య, ఎ.స్వామి నారాయణ, శాంతన్న, వెంకటేశ్వర్లు జి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**టీ మీడియా, జులై 8,ఎండపల్లి :** ఉమ్మడి వెల్లటూరు మండలాలల్లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంఘా నిర్వహించారు. ఈ సంబరాలల్లో భాగంగా మంగళవారం వెల్లటూర్ మండల సమఖ్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి మండలాల వివోఏ లు గ్రామ సంఘం అధ్యక్షురాలు హాజరై ఇందిరా మహిళా శక్తి ప్రగతి గురించి విశ్లేశించి వాటి యొక్క వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్డీఓ రఘువరన్ హాజరు అయ్యారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పడి నుండి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూన్నారు అని ప్రత్యేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి మహిళ మనులను కోటీశ్వరులుగా తీర్చిద్దిదడం రాష్ట్ర ముఖ్య మంత్రి గట్టి పట్టుదలతో వున్నారు అని అందుకే మహిళలలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం అందిస్తూన్నారు అని ప్రత్యేకంగా వెల్లటూర్ మండలానికి ఉచిత బస్సును మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగామహిళలను వ్యాపారవెత్తలుగా తీర్చిదిద్దడానికి బ్యాంకు లింకేజీ రుణాలు 2024-2025 సంవత్సరం లో 49.62 కోట్ల రూపాయలు వెల్లటూర్ మండలంలోని మహిళా సభ్యులకు ఇవ్వడంజరిగిందని. 2025-2026 లో 980, సంఘాలకు గాను 61, కోట్ల రూపాయలు అందించడానికి లక్ష్యంగా పెట్టుకోని ఏప్రిల్ 25 నుండి ఇప్పటి వరకు 9,కోట్ల రూపాయలు వెల్లటూర్ మండలం లో ని సభ్యులకు ఇవ్వడం జరిగిందని, అమ్మఆదర్శపాఠశాలలో గ్రామసంఘం అధ్యక్షురాల్లను చైర్మన్ గా నియమించి స్కూల్ మరమ్మతులు చేపించి,నూతన విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని. 20242025 ఆర్థికసంలో పీఎంఎఫ్ఎం ఇస్కీమ్కింద ఒక్కకోటి 97, లక్షల రూపాయలు 35,శాతం సబ్సిడీతో అందజేయడం జరిగిందని, మండలంలోని43, పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టించడం జరిగిందనీ, మహిళా సంఘాలకి సంబందించిన వడ్డీ లేని రుణాలు కూడా మంజూరు చేయడం జరిగిందని ఈ డబ్బులను ఇ నెల 12.07.2025తేదీ నుండి మహిళా సంఘాల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని అన్నారు. తధానంతరం మండల సమఖ్య ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు రజిత,కార్యదర్శిమౌనిక,కోశాధికారి మాధవి, ఎపిఎం చంద్రకళ,సిసి లు మురళి,గంగారాం, తిరుపతి,సతీష్,ప్రేమలత, మండలాల వీఓ అధ్యక్షులు,వివోఏలు పాల్గొన్నారు.

## అక్రమ డిప్యుటేషన్స్ ను రద్దు చేయాలి



**టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :** యుటీఎఫ్,డిటిఎఫ్, టీపీటీఎఫ్ సంఘాల వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖలో జరుగుతున్న అక్రమ డిప్యుటేషన్స్ ను రద్దు చేయాలని, అలాగే డిఈఓ ఆఫీస్ లో డిప్యూటేషన్ పై నియమించిన ఉపాధ్యాయులను తిరిగి పాఠశాలలకు పంపాలని , జిల్లా విద్యాశాఖ పై పత్రికల్లో వస్తున్న విషయాల పై సమగ్ర విచారణ జరపాలని మరియు డిఈఓ ఆఫీస్ లో సుదీర్ఘ కాలం అదనపు విధులు నిర్వర్తిస్తున్న వారి స్థానం లో సీనియారిటీని పరిగణిస్తూ కొత్త వారిని నియమించాలని కోరుతూ కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేస్తున్న యుటీఎఫ్,డిటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్ డి .కృష్ణయ్య బి. శ్రీనివాసులు, చిన్న రాములు సీనియర్ నాయకులు కే ఏసోబ్ ,కొంకల వెంకటనారాయణ తోపాటు మద్దిలేటి బి వెంకటేష్, హమీద్,శ్రీనివాస్ గౌడ్, ఐ.నారాయణ,చంద్రశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

- ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ

**టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :**



తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జులై 12న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన "మహా ధర్నా"ను విజయవంతం చేయాలని జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి వినోద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, ఆర్గనైజర్ సెక్రెటరీ సూగూరు సుభాష్ ,సహాయ కార్యదర్శి రవి సాగర్ , మహేందర్, శ్రీహరి, ధర్మ , శ్రవణ్ , రఘు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి తప్పిన పెను ప్రమాదం

- కారులో చెలరేగిన మంటలు

**టీ మీడియా , జులై 8, వరంగల్ బ్యూరో :**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ప్రయాణిస్తున్న కారులో ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహబూబాబాద్ నియోజవర్గ పర్యటనలో భాగంగా సొమ్లాతండాలో హెలిప్యాడ్ వద్దకు ఇన్నోవా క్రిస్టా కారులో వేం నరేందర్ రెడ్డి వెళ్తుండగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయనను సురక్షితంగా కారులోంచి బయటకు తీసుకొచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడున్న వారు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేయగా.. సకాలంలో అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

## సమ్మెకు జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘీభావం

- కోకిల చంద్రమౌళి

**టి మీడియా ,జులై 8,వరంగల్ బ్యూరో :**



దేశవ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)పరకాల నియోజకవర్గ కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నియోజకవర్గ కన్వీనర్ కోగిల చంద్రమౌళి తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. సమ్మెలో జర్నలిస్టులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులంతా జూలై 9న బుధవారం కేంద్ర కార్మిక సంఘాలతో పాటు జరిగే ఆందోళనలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించే ధర్నాలు, ప్రదర్శనలు ఇతర ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములం కావడం ద్వారా కార్మికుల ఐక్యతను ప్రదర్శించాలన్నారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా నిరసన చెప్పాలని టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ చంద్రమౌళి ప్రకటన విడుదల చేశారు.

## సీఎం ప్రజావాణిలో 297 దరఖాస్తులు

- స్వీకరించిన చిన్నారెడ్డి , దివ్య

**టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :**



మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 297 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 69, రెవెన్యూ శాఖకు సంబంధించి 48,విద్యుత్ శాఖకు 33, పౌర సరఫరా శాఖకు 07, ఇందిరమ్మ ఇండ్ల కోసం 45, దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 95 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. మైనారిటీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్ సమస్యలు పరిష్కారం కావడంతో వారు ప్రజా భవన్ కు వచ్చి చిన్నారెడ్డి కి, దివ్య కి లకు ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

**టీ మీడియా, జూలై8,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రగతి నగర్ లో విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్టింగ్ చేసి ఘన నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి , ఎం ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎర్వ సాయి యాదవ్

**టీ మీడియా, జులై 8, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా వనపర్తి మండల పరిధిలోని అప్పాయిపల్లి కీర్వతాండకు చెందిన లావుడియా శ్యామల మృతి చెందిన తాండ వాసుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఏర్వ సాయి యాదవ్ మంగళవారం రోజున ఇంటికి చేరుకొని మృతి దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఎర్వ సాయి యాదవ్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్వైజర్ల వేధింపులు

**(మొదటిపేజీ తరువాయి..) :** ట్రాలీ కార్మికులు 118 మంది వరకు ఉన్నారని, కార్మికుల సంఖ్య తక్కువ ఉండటం వల్ల వారిపై పనిభారం పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కార్పొరేషన్ పరిధి పెంచినందున పని విస్తరణ కూడా పెరుగుతుందని, కార్మికుల సంఖ్య తక్కువ ఉండటం వల్ల పని భారం పడుతుందని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న జీతాలు అతి తక్కువగా ఉండటం వల్ల ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రిక్షా కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. మహిళా కార్మికులను వేధిస్తున్న సూపర్వైజర్లను వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కొంతమంది సూపర్వైజర్లు మహిళలను కించపరిచే విధంగా నిత్యం సూటిపోటి మాటలతో విధి నిర్వహణలో అనేక వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణ శ్రీ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా కార్మికులు పాల్గొన్నారు.